# TS EAPCET-2024

# యూజర్ మాన్యువల్

## కంప్యూటర్ ఆధారిత పరీక్ష (CBT) కోసం స్టెప్ బై స్టెప్ గైడ్

# విషయసూచిక (Contents)


1. పరీక్ష కేంద్రంలో నివేదించు విధానము (Reporting at Test Center ) .................................. 2

2. లాగిన్( Login ) .......................................................................................................... 2

4. పరీక్షవ్రాయువిధానము ( Exam Taking Process )............................................................. 5

5. ప్రధాన స్క్రీన్ లో అందుబాటులో ఉండే ఫీచర్స్( Features Available on Main Screen)..... 6

టైమర్( Timer )............................................................................................................ 6

సెక్షన్ (సబ్జెక్ట్ )నావిగేషన్ (Section(Subject) Navigation)...................................................... 7

ప్రశ్నవిండో (Question Window)........................................................................................ 9

ప్రశ్న విండో విస్తార వీక్షణ( Question Window Expanded View )............................................ 9

క్లియర్ రెస్పాన్స్ బటన్ (Clear Response Button).................................................................... 10


సూచనలు (Instructions) ................................................................................................... 10

## 1. పరీక్ష కేంద్రంలో నివేదించు విధానము (Reporting at Test Center )

- అభ్యర్థి హాల్ టికెట్లో సూచించిన తేది మరియు సమయం ప్రకారం పరీక్షకి కనీసం రెండు గంటలు ముందుగా పరీక్ష కేంద్రంలో హాజరు కావాలెను
- అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం 15 నిమిషాల ముందు పరీక్షా కేంద్రాల ల్యాబ్‌లకు చేరుకోవాలి. గేట్ మూసివేసిన సమయం తర్వాత అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించరు.
- హాల్ టికేట్, గుర్తింపు కార్డులను మరియు అభ్యర్థులను పరిశీలించిన తర్వాత పరీక్షా హాల్ లోకి అనుమతిస్తారు
- పరీక్ష అధికారులు, అభ్యర్థి బయోమెట్రిక్ (ఫింగర్ ప్రింట్ మరియు ముఖ చిత్రం) తీసుకుంటారు
- ఇన్విజిలేటర్స్ అభ్యర్థికి కేటాయించిన కంప్యూటర్/ నోడ్ వద్దకు మార్గనిర్దేశం చేస్తారు

## 2. లాగిన్( Login )


- కేటాయించిన కంప్యూటర్/నోడ్, అభ్యర్థి వివరాలు (పేరు, ఫోటో, మొదలైనవి) ప్రదర్శించ బడతాయి.
- నిర్దేశించిన సమయానికి (సాధారణంగా పరీక్షకి 10 నిమిషాల ముందుగా) హాల్ టికెట్లో ఆదేశించినట్లు యూజర్ పేరు నమోదు చెయ్యండి.
- పరీక్ష సమయానికి 10 నిమిషాల ముందుగా పాస్వర్డ్ చెప్తారు.
- యూజర్ పేరు మరియు పాస్వర్డ్ ఎంటర్ చేసిన తరువాత "**Sign** In" బటన్ ను క్లిక్ చేయ్యండి.




- కంప్యూటర్ / నోడ్ కు సంబందిత సహాయం కోసమై మీ చేతిని ఎత్తి ఇన్విజిలేటర్ సహాయం పొందగలరు.
- మాక్ టెస్ట్ సాధన కోసం - కేవలం "సైన్ ఇన్ '' బటన్ క్లిక్చెయ్యండి. (సూచన- ఇది కేవలం మాక్ పరీక్షా మాత్రమే)

# 3. సూచనల పఠనం (Reading Instructions)

- సూచనలను వీక్షించడానికి భాషను ఎంచుకోండి



Instructions

General Instructions:

1. Total duration of examination is 180 minutes.

పరీక్ష మొత్తం వ్యవధి 180 నిమిషాలు

2. The clock will be set at the server. The countdown timer in the top right corner of screen will display the remaining time available for you to complete the examination. When the timer reaches zero, the examination will end by itself. You will not be required to end or submit your examination

గడియారం సర్వర్ పై సెట్ చేయబడును. స్క్రీన్ కు పై భాగములో కుడి మూలలో (కార్నర్) లో కౌంట్ డౌన్ టైమర్ మీకు పరీక్ష పూర్తి చేయడానికి అందుబాటులో ఉండే మిగితా సమయం సూచిస్తుంది. టైమర్ జీరో కు చేరుకున్నప్పుడు, పరీక్ష దానంతటే అదే ముగుస్తుంది, ప్రత్యేకంగా సబ్మిట్ చేయ వళసిన అవసరం లేదు

3. The Question Palette displayed on the right side of screen will show the status of each question using one of the following symbols:


1 You have not visited the question yet.

2 You have not answered the question.

3 You have answered the question.



- పరీక్షకు సంబంధిత సూచనల పఠనం



Other Important Instructions

Other Important Instructions

1. The Question Paper consists of objective type questions:

ప్రశ్న పత్రంలోని వివరాలు

| S.No | Section Name | No. of Questions | Marks | Marks Per Question |
|---|---|---|---|---|
| 1 | MATHEMATICS | 80 | 80 | 1 |
| 2 | PHYSICS | 40 | 40 | 1 |
| 3 | CHEMISTRY | 40 | 40 | 1 |
| | Total | 160 | 160 | |

2. You will be given 180 minutes to attempt 160 questions.


160 ప్రశ్నలకు జవాబు ఇవ్వడానికి మీకు 180 **నిమిషాల** సమయం ఇవ్వబడుతుంది.

3. There are no negative marks.

నెగెటివ్ మార్కులు ఉండవు

I have read and understood the instructions. All computer hardware allotted to me are in proper working condition. I declare that I am not in possession of / not wearing / not carrying any prohibited gadget like mobile phone, bluetooth devices etc. /any prohibited material with me into the Examination Hall.I agree that in case of not adhering to the instructions, I shall be liable to be debarred from this Test and/or to disciplinary action, which may include ban from future Tests / Examinations


- **(Step1)** డిక్లరేషన్ పై క్లిక్ చేయండి.
- మీరు సూచనలు మళ్ళీ చదవటానికి, "**Previous**" బటన్ సహాయపడుతుంది.
- **(Step2)** **"I am ready to begin**" బటన్ మీద క్లిక్చెయ్యండి.
- మీరు **"I am ready to begin**" బటన్ పై క్లిక్ చేసిన వెంటనే టైమర్ లెక్కింపు మొదలవుతుంది




## 4. పరీక్షవ్రాయువిధానము ( Exam Taking Process )

- అభ్యర్థి తాను ఏ సెక్షన్ (సబ్జెక్ట్)తో పరీక్ష ప్రారంభం చెయాలనుకుంటున్నారో , ఆ సెక్షన్(సబ్జెక్ట్)ను సెలెక్ట్ చేసుకోవాలి.
- ఎంచుకున్న సెక్షన్(సబ్జెక్ట్) నుండి మొదటిప్రశ్న సమాధానం ఇవ్వడానికి ప్రదర్శించబడుతుంది,  లేదా మీ స్క్రీన్ కుడి వైపు ఉన్న ప్రశ్న పాలెట్లో మీకు కావలసిన ప్రశ్నసంఖ్యని క్లిక్ చెయ్యండి
- ఎంచుకున్న ప్రశ్న సంఖ్య యొక్క ప్రశ్న మరియు ఎంపికలు "ప్రశ్న విండో" లో ప్రదర్శించబడుతాయి
- ఇచ్చిన నాలుగు ఎంపికలలో మీ జవాబుకు సంబంధించిన ఎంపిక యొక్క బటన్ పై క్లిక్ చెయ్యండి
- మీరు ఎంపిక చేసిన జవాబును మార్చడానికి, ఇంకొక ఎంపిక బటన్ పై క్లిక్ చెయ్యండి
- మీరు సమాధానం తొలగించాలనుకుంటే, “**Clear Response**” బటన్ పై క్లిక్ చెయ్యండి
- మీ జవాబును సేవ్ చేయడానికి, మీరు తప్పనిసరిగా “**Save & Next”** బటన్ పై క్లిక్ చేయాలి
- ప్రశ్నను పునరాలోచన కోసం మార్క్ చేయడానికి, “**Mark for Review & Next”** బటన్ పై క్లిక్ చేయండి పునరాలోచన కోసం మార్క్ చేసిన ప్రశ్నకు ఒకవేళ జవాబు ఎంపిక చేసి ఉంటే, ఆ జవాబు మూల్యాంకనం కోసం పరిగణలోనికి తీసుకోబడును

**గమనిక :** సమాధానాలు సేవ్ చేయబడిన లేదా సమాధానం ఇచ్చిన తర్వాత సమీక్ష కోసం గుర్తించబడిన ప్రశ్నలు మాత్రమే మూల్యాంకనం కోసం పరిగణించబడతాయి.




- పరీక్ష ముగింపు సమయం వరకు **Submit** బటన్ పని చేయదు. మీ జవాబులను పరీక్ష ముగింపు సమయం తరువాత కంప్యూటర్ ఆటోమేటిక్ సేవ్ చేసుకుంటుంది.
- పరీక్ష సారాంశం మీకు ప్రదర్శించబడుతుంది.
- ధృవీకరించుటకు "**Yes**" బటన్ ను క్లిక్ చేయ్యండి
- ఈ నిర్ధారణతో మీ యొక్క పరీక్ష విజయవంతంగా ముగుస్తుంది.




## 5. ప్రధాన స్క్రీన్ లో అందుబాటులో ఉండే ఫీచర్స్( Features Available on Main Screen)


### టైమర్( Timer )

- మీరు "**I am ready to begin**" బటన్ క్లిక్ చేసిన వెంటనే టైమర్ లెక్కింపు మొదలవుతుంది
- స్క్రీన్కు కుడి వైపున పై మూల పరీక్ష పూర్తి చేయడానికి అందుబాటులో ఉండే మిగితా సమయాన్ని సూచిస్తుంది.
- టైమర్ జీరో కు చేరుకున్నప్పుడు, పరీక్షదానంతట అదే ముగుస్తుంది, ప్రత్యేకంగా సబ్మిట్ బటన్ క్లిక్ చేయవల్సిన అవసరం లేదు.




## సెక్షన్ (సబ్జెక్ట్ )నావిగేషన్ (Section(Subject) Navigation)


- స్క్రీన్ పై భాగములో ప్రశ్న పత్రము యొక్క సెక్షన్ (సబ్జెక్ట్) వివరాలు ప్రదర్శించబడతాయి.
- సెక్షన్ (సబ్జెక్ట్) పేరుపై క్లిక్ చేసినచో ఆ సెక్షన్ (సబ్జెక్ట్)లోని ప్రశ్నలను వీక్షించవచ్చు.
- అభ్యర్థి వీక్షిస్తున్న ప్రస్తుత సెక్షన్(సబ్జెక్ట్) హైలేట్ చేయబడతాయి.
- మీకు కేటాయించిన పరీక్ష సమయంలో మీ సౌలభ్యం ప్రకారం, మీరు సెక్షన్ (సబ్జెక్ట్) నైనా లేదా ప్రశ్నల నైనా పరీక్ష మధ్యలో మార్చుకోవచ్చు.




- సెక్షన్లోని ఆఖరి ప్రశ్నకు **Save & Next** బటన్ పై క్లిక్ చేసిన తరువాత, మీరు తరువాత సెక్షన్ లోని మొదటి ప్రశ్నకు స్వయంచాలకంగా (ఆటోమేటిక్ గా) తీసుకు వెళ్ళబడతారు.
- ప్రతి సెక్షన్ లో ప్రశ్న పాలెట్ ప్రదర్శించే లెజెండ్ ద్వారా అభ్యర్థి సంబంధిత సెక్షన్ సారాంశం చూడవచ్చు

## ప్రశ్నపాలెట్(Question Palette)


- స్క్రీన్ కు కుడి వైపున ఉన్న ప్రశ్న పాలెట్, ఎంచుకున్న విభాగంలోని అన్ని ప్రశ్న సంఖ్యలను మరియు వాటి స్థితులను, ఈ దిగువ చిహ్నములతో సూచిస్తుంది




- ప్రశ్నను పునరాలోచన కోసం మార్క్ చేసిన స్థితి, మీరు ప్రశ్నను మళ్ళీచూస్తారని సూచిస్తుంది. ఒకవేళ జవాబు ఇచ్చిన తరువాత పునరాలోచనకోసం మార్క్ చేసినచో, ఆ ప్రశ్నకు మీ జవాబు మూల్యాంకనం కోసం పరిగణలోనికి తీసుకోబడును.


## ప్రశ్న విండో (Question Window)

- ప్రశ్న విండో ప్రశ్నని ఎంపికలతో పాటు ప్రదర్శిస్తుంది
- ప్రశ్న పాలెట్ నుండి ఒక ప్రశ్న సంఖ్యను ఎంచుకుంటే, సంబంధిత ప్రశ్న మరియు దాని ఎంపికలు, ప్రశ్న విండోలో ప్రదర్శించబడతాయి





## ప్రశ్న విండో విస్తార వీక్షణ( Question Window Expanded View )

- ప్రశ్న విండో పరిమాణం పెంచటానికి (Maximize), మీరు “>” యారో మార్క్ పై క్లిక్ చేయ్యండి
- ప్రశ్న విండో పరిమాణం తగ్గించటానికి, “<” యారో మార్క్ పై క్లిక్ చేయ్యం





- ప్రశ్న విండోలో స్క్రోల్- బార్ క్రిందికి పైకి స్క్రోల్ చేసినచో అభ్యర్థి సుదీర్ఘ ప్రశ్నలను వీక్షించవచ్చు





## క్లియర్ రెస్పాన్స్ బటన్ (Clear Response Button)

- మీరు ఎంపిక చేసిన జవాబును తొలగించటానికి, **Clear Response** బటన్ పై క్లిక్ చెయ్యండి




## సూచనలు (Instructions)

- పరీక్ష వ్రాయు సమయములో కూడ, సూచనలను వీక్షించుటకు “**Instructions**” బటన్ ను క్లిక్ చెయ్యండి




- సూచనల యొక్క వీక్షణను ముగించి , మరలా పరీక్ష వ్రాయుటకు “**Close X**” బటన్ ను క్లిక్ చేయ్యండి